# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–1 18, నవంబరు, 2014

యుకె ఓపెన్ 2014 తాయిక్వాండో అంతర్జాతీయ పోటీలలో కాంస్య పతకాన్ని గెలుచుకున్న కరాటె రాజునాయక్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అభినందించారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఓ.యు.జె.ఎ.సి. ఛైర్మన్ రాజునాయక్ కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాజునాయక్ మరిన్ని విజయాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆభిలషించారు. భారతదేశం తరపున లండన్ పోటీలలో పాల్గొన్న ఏకైక క్రీడాకారుడు రాజునాయక్. రాబోయే 25వ ప్రపంచ క్రీడలలో పాల్గొననున్న రాజుకు విజయం చేకూరాలని ఆయనకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం